ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం.. 5



18వ వసంతంలోకి...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు 8



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు..
# పటిష్ట ఏర్పాట్లు

- 224 మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సిబ్బందికి రెండు దశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు
- 112 పోలింగ్ స్టేషన్లకు మైక్రో అబ్జర్వర్ల నియామకం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** ఈ నెల 27న జరిగే కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలో పటిష్ట ఏర్పాట్లు చేశామని.. ఇప్పటికే 224 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో)కు రెండుదశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి.కరుణ.. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులతో శనివారం వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లాలోని ఏర్పాట్లను వివరించారు. 112 పోలింగ్ స్టేషన్లకు 112 మంది పీవోలు, 112 మంది ఏపీవోలను నియమించామని... ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఇద్దరు చొప్పున ఇతర ప్రిసైడింగ్ అధికారుల (ఓపీవో)ను నియమించినట్లు తెలిపారు. మూడు కేటగిరీలకు సంబంధించి రిజర్వ్ కేటగిరీలో 90 మంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మొత్తం 112 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని.. 19 మందిని రిజర్వ్‌లో ఉంచినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్లలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 224 బ్యాలెట్ బాక్సులు అవసరం కాగా రిజర్వ్‌తో కలిపి 324 బాక్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా మిగతా 2లో...

## రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు
# ప్రోత్సహించాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం వల్ల పొందే లాభాలను గ్రామాలలోని రైతులకు అవగాహన కల్పించి వారిని ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో డివిజన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2025 ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను సన్నద్ధం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే తక్కువ విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులకు మరింత అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేలా చూడాలన్నారు. వీరితోపాటు రసాయనిక పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు. దీనికోసం వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు సెర్ప్ సిబ్బంది మండలం, గ్రామస్థాయిలో రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశాలు నిర్వహించాలని, ఇంటింటికి మిగతా 2లో...



## విద్యా సంబంధమైనవేకాక అన్ని విషయాల్లో..
# ముందంజలో వుండండి

- డీఈఓ పివిజె రామారావు
- 10 వ తరగతిలో 100 శాతం, ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ సాధించిన 7 విద్యార్థులకు శుభాకాంక్షలు

2లో

## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని మత్స్యకారులు, ఆక్వా రైతులు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద అమలవుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు.శనివారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జాతీయ మత్స్య అభివృద్ధి 2లో

(మొదటిపేజీ తరువాయి)

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

నిర్వహించేందుకు 454 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో 24 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్‌టీ) విధులు నిర్వర్తిస్తున్నట్లు వెల్లడించారు. 11 చెక్‌పోస్టుల వద్ద రెండు షిఫ్ట్‌ల్లో 22 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీ) విధుల్లో ఉన్నాయని, ఏడు వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్‌టీ) కూడా పనిచేస్తున్నాయన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లను కూడా అవసరం మేరకు నియమించామని, నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల వ్యయ పరిశీలన బృందం అప్రమత్తతతో పనిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. వర్చువల్ సమావేశంలో డీఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

## రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలి



తిరిగి దాని ప్రయోజనాలను వివరించాలన్నారు. అదే విధంగా రైతులు పచ్చిరొట్ట మాత్రమే కాకుండా పొలంలో నవధాన్యాలను చల్లుకొని నేలను మరింత సారవంతంగా మార్చుకోవచ్చని, తద్వారా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ డిపిఎం పార్థసారథి, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు ఎన్ పద్మావతి, జె జ్యోతి, మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డిదారిన వినియోగదారులపై విద్యుత్ భారం



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో ఒక ప్రక్క విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూనే మరో ప్రక్క ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరుతో సుమారు 15,486 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో పెరిగిన విద్యుత్ చార్జీలకు సంబంధించిన బిల్లులను వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రక్క కరెంటు చార్జీలు పెంచలేదని చెబుతూనే మరో ప్రక్క నాలుగు రకాల సర్దుబాటు చార్జీలను వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లులలో 100 నుండి 200 శాతం వసూలు చేస్తుందన్నారు. విద్యుత్ సర్దుబాటు పేరుతో వేల రూపాయలు వేస్తూ వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. ఒక చిల్లకల్లు సెక్షన్ పరిధిలోని 900 సర్వీస్ లను గత డిసెంబర్ లో తనిఖీలు నిర్వహించి వీటిలో 300 సర్వీసులకు అదనపు లోడు పేరుతో 10 లక్షల రూపాయలు పైగా వినియోగదారుల నుండి వసూలు చేసింది అన్నారు. ఒక్క షేర్ మహ్మద్ పేట గ్రామంలో 85 సర్వీస్ లకు 2.5 లక్షల రూపాయలు వినియోగదారుల నుండి వసూలు చేసింది అన్నారు. రానున్న ఏప్రిల్ నుండి టైం ఆఫ్ ద డే పేరుతో రాత్రి 6 గంటల నుండి 10 గంటల వరకు యూనిట్ కు 50 పైసల నుండి రూపాయి వరకు అదనపు భారం వేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో యూనిట్ కి 6 పైసలు వసూలు చేయటాన్ని హైకోర్టు కొట్టివేసిందని కానీ ఈ ప్రభుత్వం చట్టం మార్చి చట్టబద్ధత కల్పించి ఒక యూనిట్ కు రూపాయి వరకు విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదానితో 25 సంవత్సరాలు పాటు విద్యుత్ ఒప్పందం చేసుకుందని అయినప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించడం లేదని ఒక సిపిఎం పార్టీ మాత్రమే ఈ విద్యుత్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తుందని, టైం అప్ థ డే పద్ధతి వద్దని, ఆదాని ఒప్పందాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఉద్యమిస్తుంది. ఈ ఉద్యమానికి ప్రజలందరూ ప్రజా ఉద్యమంగా భావించి తమతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండలం పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ దంతాల వెంకటేశ్వర్లు, వివి రాంప్రసాద్, కాకనబోయిన లింగారావు, దంతాల నరేంద్ర, బాలు, కాకనబోయిన సుబ్బారావు, కె వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, షేక్ మేర సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంబంధమైనవేకాక అన్ని విషయాల్లో ముందంజలో వుండండి

### 10 వ తరగతిలో 100 శాతం, ఎన్ఎమ్ఎమ్ఎస్ సాధించిన 7 విద్యార్థులకు శుభాకాంక్షలు

### డీఈఓ పివిజె రామారావు

### విజయాలకు కారకులు గుడ్లవల్లేరు ఎంఇఓ, హెచ్ఎమ్ జగన్మోహనరావుకు అభినందనలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** విద్యా వసంబంధమైనవే కాక గేమ్స్, సైన్స్ ఫెయిర్, ఎన్ఎమ్ఎమ్ఎస్, ఇన్స్పైర్ లాంటి అన్ని విషయాల్లో విద్యార్థులు ముందంజలో వుండి విజయం సాధించాలంటూ కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు ఆకాంక్షించారు. అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల 79వ వార్షికోత్సవానికి డిఇఓ పివిజె రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుత ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అంగలూరు విద్యార్థులు ఏడుగురుజాతీయ మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్షిప్ సాధించడం గొప్ప విషయమని విద్యార్థినులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ గత సంవత్సరం విద్యార్థులు 100% సాధించారు కాబట్టి ఇక అంతకుమించి మీరు సాధించాల్సిందేదన్నా ఉందంటే ఎక్కువ మందికి ఎక్కువ శాతం మార్కులు రావడమేనని అది సాధించి రాబోయే సంవత్సరం వాళ్లకి టార్గెట్ పెట్టాలని అభిలషించారు. గుడ్లవల్లేరు, పామర్రు మండలాలకు మండల విద్యాశాఖ అధికారి 1గా బాధ్యతలు నిర్వహిస్తూ కూడా హైస్కూల్లో విద్యార్థుల విజయాలకు అహర్నిశలు కష్టపడుతున్న హెచ్ఎం జగన్మోహనరావును అభినందించారు స్కూల్ చక్కని వాతావరణంలో ఉందంటూ గులాబీతోటలోకి వచ్చిన అనుభూతి కలుగుతుందని విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఉయ్యూరు డివైఈవో ఐ పద్మారాణి, ఎంఈఓ 2 జి గోపాల్, సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, గ్రామ పెద్దలు దుగ్గిరాల శేషు బాబు,ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ కళ్యాణి, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ కె లక్ష్మీనారాయణ డైట్ సీనియర్ అధ్యాపకులు వినయ్ కుమార్,, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక అంశాలు ప్రదర్శించి ఆహూతులను అలరించారు.

## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



బోర్డు వారి సహకారంతో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులు, ఆక్వా రైతులకు ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహయోజన (పీఎం – ఎం కెఎస్ఎస్‌వై) పథకం వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్, ఈ-శ్రమ్ వంటి పోర్టల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, తద్వారా అర్హులైన వా రు పథకాలలోని ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉందన్నారు. 2025 మార్చి 31కి ఆర్థిక సంవత్సరంతో పథకం ముగిసే అవకాశం ఉండ టంతో ఆ లోపుగా గ్రామ మత్స్య సహాయకుల సహకారంతో లబ్దిదారులను గుర్తించి పోర్టల్‌లో పేర్లను నమోదు చేయించి పథకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు టెక్నికల్ కన్సల్టెంట్ సాల్మా, మత్స్య శాఖ జిల్లా అధికారి నాగ బాబు, మెప్మా పీడీ సాయిబాబు, మత్స్య అభివృద్ధి అధికారులు, ఏడీలు, గ్రామ మత్స్య సహాయకులు, మత్స్యకారులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో ఉండాలి






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శానిటరీ సెక్రెటరీ తో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నగర ప్రజలకు పారిశుధ్యంలో మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. వ్యర్ధాలు సేకరించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్ధాల నిర్వహణ జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని సేకరించిన వ్యర్ధాలను కూడా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులు చర్చించారు. డ్రోన్ల సర్వేలెన్సుల ద్వారా నగరంలో ఉన్న వ్యర్ధాలను గమనించడమే కాకుండా వాటిని సత్వరమే తొలగించేటట్టు శానిటరీ సిబ్బంది ఎంతమంది చర్యలు తీసుకున్నారు ఇంకా పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, దానికి గల కరణాలు ఏంటి వంటి వాటిపై విచారించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రతి సెక్రటరీ తన పరిధిలో గల ఉన్న షాపు యజమానులకు ఖచ్చితంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడమే కాకుండా మార్చ్ 1, 2025 నుండి వారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడిన అమ్మిన చట్టరీత్యమైన చర్యలు తీసుకోబడిందని తెలపాలన్నారు. ప్రజలు దోమకాటు వల్ల అనారోగ్య బారిన పడకుండా నిరంతరం యాంటి లార్వే ఆపరేషన్లు జరుగుతుండాలని, నిత్యం ఫాగింగ్, ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే జరుగుతుండాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ప్రభు దాస్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, వెహికల్ డిపో ఇంఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యేసు పాదం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపి నాయక్, శానిటరీ సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.


## అక్రమంగా గంజాయి తరలించు నిందితుడిని అరెస్ట్


### సుమారు 04 లక్షల రూపాయల విలువైన 78 కేజీల గంజాయి స్వాధీనం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సిటీ టాస్క్ ఫోర్స్, లా& ఆర్డర్ బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ఏరియాలో వాహన తనిఖీ చేస్తూ అనుమానిత అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను అదుపులోనికి తీసుకుని అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు అయిన మహారాష్ట్ర ఒసామాబాద్ ఏరియాకి చెందిన శేషా రావు మానే (39) ను విచారించి గుణదల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. మహారాష్ట్రకు చెందిన శేషా రావు మానే అనే వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన సచిన్ కద్మ్ అనే కాంట్రాక్టర్ దగ్గర గత కొంతకాలంగా డ్రైవరు గా పనిచేస్తున్నట్లు, ఈ క్రమంలో తన యజమాని అయిన సచిన్ నువ్వు విశాఖపట్నం వెళ్ళి అక్కడ నుండి గంజాయిని కర్నాటక తీసుకువెళ్లి అందిస్తే నీకు ఎక్కువ డబ్బులు వస్తాయి అని చెప్పడంతో ఎక్కువ డబ్బులకు ఆశపడి వెంటనే సరే అనుకుని అక్కడ నుండి ట్రైన్ ద్వారా విశాఖపట్నం వెళ్ళి అక్కడ సచిన్ చెప్పిన వ్యక్తి అయిన అనకాపల్లి కి చెందిన శంకర రావు, నర్సీపట్నం కు చెందిన రవి కుమార్ అనే వారితో మాట్లాడగా ఆయిల్ టాంక్‌లలో గంజాయి ఎవ్వరికీ కనపడకుండా ఉండేవిధంగా లోపల ఒక అర లాగా తయారు చేసి దానిలో పెట్టి మిగిలిన సగ బాగంలో ఆయిల్ తో నింపిన టాంక్ లను కర్నాటకా తీసుకువెళ్లిన తరువాత అడ్రస్ చెపుతాము అక్కడ చెప్పిన అడ్రస్ లో డెలివరీ ఇవ్వాలి అని చెప్పగా సరేనని అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం తీసుకుని దానిలో ముందుగా ఏర్పాటు చేయబడిన నాలుగు ఆయిల్ టాంక్ లను ఒక ట్రక్ అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం లో ఎక్కించుకుని విశాఖపట్నంనుండి హైదరాబాదు వైపు నుండి కర్నాటకా వెళ్లడానికి విజయవాడ మీదుగావెలుతున్న సమయంలో టాస్క్ ఫోర్స్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ఇన్నర్ రింగ్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి సుమారు 78 కె.జి.ల గంజాయి వాటిని తరలించడానికి ఉపయోగించిన అశోక్ లైలాండ్ దోస్త్ వాహనం ను, ఖాళీ ఆయిల్ టాంక్ లను స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది. మిగిలిన వారు పరారీలో ఉన్నారు. వారిపై నిఘా ఏర్పాటు చేశారు. ఎవ్వరూ గుర్తించలేని విధంగా ఆయిల్ టాంక్ లలో ప్రత్యేక అరలను ఏర్పాటు చేసి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ కుమార్‌ని, నాగ శ్రీనివాస్‌ని, గుణదల ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావుని, వారి సిబ్బందిని అధికారులు అభినందించారు. ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా గంజాయి సాగు, మత్తుపదార్థాలను రవాణా, విక్రయించడం, సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది తెలిపిన ప్రత్యేక నెంబర్, మెయిల్ ఐడీల ద్వారా నార్కోటిక్ సెల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడును. నెంబర్: 9121162475

## ప్రపంచ చైతన్యాన్ని మేల్కొల్పడానికి శతాబ్దానికి ఒకసారి జరిగే కార్యక్రమం

# మహా మహాశివరాత్రి 2025




**విజయవాడ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** పురాతన ఆధ్యాత్మిక సంప్రదాయాలు, అరుదైన ఖగోళ దృగ్విషయాల అద్భుతమైన కలయికలో, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అన్వేషకులు ఫిబ్రవరి 26, 2025న మహా మహాశివరాత్రి 2025ని జరుపుకోనున్నారు. ఈ సంవత్సరం ఆచారం విశిష్టమైనది, భారతదేశంలోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే భారీ తీర్థయాత్ర –, ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే అసాధారణ గ్రహ అమరికతో సమానంగా ఉంటుంది, ఇక్కడ సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి, శని సమకాలీకరించబడి, స్పృహ విస్తరణకు అసమానమైన ద్వారం సృష్టిస్తుంది. ఈ ప్రపంచ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నాయకత్వం వహిస్తూ, నందిజీ మహా మహాశివరాత్రి ప్రపంచ యోగి దినోత్సవాన్ని నిర్వహిస్తారు, ఇది స్పృహను పెంచడానికి, నాయకత్వ సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి, ఉన్నత అవగాహన శక్తిని ఉపయోగించుకోవడానికి రూపొందించబడిన ఒక లీనమయ్యే వర్చువల్ అంతర్గత తీర్థయాత్ర. "144 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ అరుదైన విశ్వ సంఘటనల అమరిక మహా కుంభమేళా ద్వారా విస్తరించబడుతుంది, ఇక్కడ 600ం మిలియన్ల ప్రార్థనలు బృహస్పతి గ్రహం యొక్క 12 సంవత్సరాల కక్ష్యలో కలుస్తాయి, ఇది గురువుగా ఉన్నతీకరించబడింది, ఇది చైతన్యం. ఈ మహా మహాశివరాత్రి యొక్క కృప యొక్క పరిమాణాన్ని ఎవరైనా తమ అంతర్గత దీపాన్ని వెలిగించడం ద్వారా సక్రియం చేయవచ్చు. మహా కుంభమేళా యొక్క దైవిక నదులలో శుద్ధి, పునరుద్ధరణ, స్పష్టత మాదిరిగానే, మనం శివునితో ఐక్యతలో విలీనం కావడానికి సిద్ధంగా ఉన్నాము. "మంచితనం గెలుస్తుంది" అని అర్థం వచ్చే తమిళ వ్యక్తీకరణ 'శైవం వెట్రి'" అని ప్రపంచ యోగి దినోత్సవం మహాశివరాత్రి, ప్రపంచ జ్ఞానోదయాన్ని పెంపొందించే చేతన సామాజిక వేదిక అయిన సిఎన్ఇఎస్ఎస్ వ్యవస్థాపకుడు నందిజీ అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తించి, 2014లో ఐక్యరాజ్యసమితి ఆమోదించిన మహాశివరాత్రి ప్రపంచ యోగి దినోత్సవం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యాన్ని జరుపుకుంటుంది – యోగి, శివుడు కావడానికి ఉన్నత చైతన్యాన్ని సాధికారత, సాధించడం. ఈ ప్రపంచ బహుళ–రోజుల వర్చువల్ ఈవెంట్ అందరికీ తెరిచి ఉంటుంది. ఈవెంట్ తేదీలు: 26, 28 ఫిబ్రవరి 2025. ఈ చారిత్రాత్మక అనుభవంలో భాగం కావడానికి, www.worldyogiday.orgలో నమోదు చేసుకోండి.

# సేవా గుణం దాతృత్వం ఆయనకే సొంతం

## అల్లూరి భాను ప్రకాష్ వర్మకు పండితుల వేద ఆశీర్వచనం





**అమరావతి మేజర్ న్యూస్ :** సేవతత్పరులు ఆధ్యాత్మిక సేవకులు దాన ధర్మాలకు మారు పేరుగా ఈ ప్రాంత ప్రజలతో మమేకమై తన ప్రత్యేకతను చాటుకుంటున్న అల్లూరి భాను ప్రకాష్ వర్మ కు నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో పలువురు పండితులు వేద ఆశీర్వచనం చేశారు. శనివారం ఉదయం ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆయన చేస్తున్న వృత్తి వ్యాపారాలలో రాణించాలని పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ అల్లూరి భాను ప్రకాష్ వర్మ ఆయన సతీమణి అన్నపూర్ణమ్మ వారి కుమారుడు సీతారామరాజు వారి కుటుంబం వివిధ ప్రాంతాలలో చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఆయన చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు నిరవధికంగా పూర్తి చేయాలని, వ్యాపారాలలో రాణించాలని కోరారు. విదేశాలలో ఉన్న వారి కుటుంబ సభ్యులు వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో బాగా రాణించాలని పండితులు అక్షితలు వేసి భాను ప్రకాష్ వర్మను దీవించారు. శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈనెల 26, 27 వ తేదీలలో జరుగుతున్న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా విశేషంగా జరుగుతున్న అభిషేకాలు, శ్రీ భ్రమరాంబా మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణానికి హాజరు కావాల్సిందిగా ఆలయ అర్చకులు ఆయనను ఆహ్వానించారు. ఇంత ఘనంగా తనను సత్కరించిన అర్చకులు, వేదపండితులకు భాను ప్రకాష్ వర్మ ధన్యవాదములు తెలిపారు.

# వ్యర్థాలను తగ్గిస్తూ, కాలుష్యాన్ని నివారిస్తూ, పర్యావరణాన్ని కాపాడుదాం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్‌లో భాగంగా స్వచ్ఛ గుడ్లవల్లేరు సాధనకు గుడ్లవల్లేరు పంచాయతీ శ్రీకారం చుట్టింది. గ్రామంలో ఇళ్ళల్లో ఉత్పత్తయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, నిర్వహణచేస్తూ సంపద సృష్టించడానికి పంచాయతీ నడుం బిగించింది. అందుకు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రజలకు చెత్తల నిర్వహణపై అవగాహన కలుగచేస్తూ, సేకరణలో ప్రజా సహకారం అభ్యర్థిస్తూ ఇంటింటికీ కరపత్రాల పంపిణీని పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, సిబ్బంది శనివారం ప్రారంభించారు. తేమ అధికంగా వుండి కూరగాయల, పండ్ల తొక్కులు, ఆకులు, వాడిన కాఫీ, టీ పొడులను తడిచెత్తగా ఆకుపచ్చ డబ్బాల్లో, అలాగే పేపర్లు, ప్లాస్టిక్, లోహ సామాగ్రి, వస్త్రాలు, కలప లను రీసైక్లింగ్ నిమిత్తం పొడిచెత్తగా బ్లూ డబ్బాల్లో, అదేవిధంగా బ్యాటరీలు, పెయింట్ డబ్బాలు, సెంట్, స్ప్రే, పాలిష్ బాటిల్స్, పాతమందులు, వాడిన సిరంజీలు హానికర చెత్తగా ఎర్ర డబ్బాల్లో వేరుగా సేకరణ సిబ్బందికి అందించాలని మహిళలను కోరారు. తడిపొడి చెత్తలను ప్రాసెస్ చేయడం ద్వారా వనరుల అవసరాన్ని తగ్గించవచ్చని, భూమిపై అదనపు వ్యర్థాలను తగ్గిస్తూ, కాలుష్యాన్ని నివారిస్తూ, పర్యావరణ స్థిరత్వానికి దోహదడే విధంగా స్వచ్ఛ గుడ్లవల్లేరు సాధించేందుకు సహకరించాలని కరపత్రాలలో కార్యదర్శి నరసింహారావు కోరారు. పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ అవగాహన కలుగచేస్తున్నారు.




## అందుబాటులోకి టాటా సఫారి ప్రీమియం ఎడిషన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ఎస్యూవీ తయారీదారు టాటా సఫారీ వాహనం అందుబాటులోకి తీసుకువచ్చి 27 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టాటా మోటార్స్ నుంచి టాటా సఫారి నూతన ఎడిషన్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 27 ఐకానిక్ సంవత్సరాలను గర్వంగా జరుపుకోవడంలో భాగంగా లగ్జరీ, పవర్, ప్రత్యేక బోల్డ్, అధునాతన ఎక్స్క్లూజివ్, లిమిటెడ్ స్టీల్త్ ఎడిషన్‌ను ప్రారంభించిందన్నారు. కేవలం 2,700 యూనిట్లకు పరిమితం చేయబడిన ఈ ప్రీమియం ఎడిషన్ ప్రత్యేకమైన, అత్యుత్తమ ఎస్ యూవీ సౌందర్యాన్ని పునర్నిర్వచించే హ్యారియర్, సఫారి రెండింటిలోనూ అందుబాటులో ఉంటుందన్నారు. సొగసైన, మోనోటోన్ ఛార్జ్‌కు నాయకత్వం వహించడంతో, ఈ స్టీల్ లైనప్ ఒక ప్రత్యేక వాహనాన్ని సొంతం చేసుకోవడంలో అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ప్రాధాన్యతలను ప్రదర్శించే వాంఛనీయత యొక్క తాజా తరంగాన్ని టాటా మోటార్స్ ప్రేరేపిస్తుందన్నారు. కేవలం కొన్ని యూనిట్లు మాత్రమే అమ్మకానికి ఉండటంతో, స్టీల్ ఎడిషన్ కోసం బుకింగ్స్ ఈ రోజు నుండి ఆన్‌లైన్‌లో, దేశవ్యాప్తంగా మా డీలర్‌షిప్‌లలో ప్రారంభమవుతాయని చెప్పారు.

# పేర్ని నాని వ్యాఖ్యలపై మండిపడ్డ కనపర్తి..

## వెంట్రుక పీక్కోవడం వైసీపీ నాయకులకు అలవాటైపోయింది.




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వెంట్రుకలు పీక్కోవడం వైసీపీ నేతలకు బాగా అలవాటైపోయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్ ఎద్దేవా చేసారు.. మంత్రి కొల్లు రవీంద్ర వెంట్రుక కూడా పీకలేదు అంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై కనపర్తి శ్రీనివాస్ శనివారం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన కనపర్తి శ్రీనివాస్ పేదల బియ్యాన్ని దిగమింగి అరెస్టు చేస్తారన్న భయంతో సతీసమేతంగా పారిపోయిన పేర్ని నాని బలహీన వర్గాలకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర ను కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటని, ఏస్ వ్యాఖ్యలు బలహీన వర్గాల పట్ల వైసీపీకి ఉన్న చులకన భావనకు అద్దం పడతాయని కనపర్తి శ్రీనివాస్ అన్నారు.. ఎన్నికల్లో జనమే వైసీపీ నేతలకు గుండు కొట్టారని, నియోజకవర్గానికి వెళితే ప్రజలు, కార్యకర్తలు చెప్పు తీసుకు కొడతారన్న భయంతో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గం నుంచి పరారైన పేర్ని నానీ, కొడాలి నాని, వల్లభనేని వంశీలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని భాష సరిచేసుకోవాలని కనపర్తి శ్రీనివాస్ హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

## ప్రకటన

క్రైం నెం 302/2013 అం/సె 420,406 ఐపిసి, మాచవరం పోలీస్ స్టేషన్, విజయవాడ.సి.సి.నెం. 363/2017, మొదటి అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ విజయవాడలో ముద్దాయి షేక్ మహ్మద్ రఫీ తండ్రి వలి, డోర్ నెం.74-14-49, అయ్యప్ప నగర్, పటమట, విజయవాడ అనువారిపై విజయవాడ మొదటి ఎసిఎమ్.ఎమ్.వారు. సదరు ముద్దాయి యు/సె 82 సిఆర్‌పిసి ప్రకారం ప్రకటన నేరస్థునిగా ప్రకటించడమైనది. సదరు ముద్దాయిలు ప్రకటించిన 30రోజుల లోపు విజయవాడ సూర్యరావు పోలీస్టేషన్ పక్కన విజయవాడ మొదటి ఎసిఎమ్ ఎమ్ కోర్టులోతనంతట తాను హజరుకావలసినదిగా సదరు ముద్దాయి గురించి సమాచరం తెలిసిన యెడల మాచవరం యస్ హెచ్ ఓ గారికి కాని కోర్టు వారికి తెలియచేయవలసినదిగా తెలియచేయడమైనది.

**ఇట్లు**
**స్టేషన్ హౌస్ ఆఫీసర్**
**మాచవరం పోలీస్ స్టేషన్, విజయవాడ**



## రామచంద్రపురంలో ఆలపాటి గెలుపుకు ప్రచారం

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శనివారం కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి పార్టీల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందికు కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు.

### సచివాలయాలలో ప్రచారం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నేతలు గ్రామ సచివాలయంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పులిగడ్డ సచివాలయం, కొత్తపేట సచివాలయం ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును గురించి వివరించారు. ఈ సందర్భంగా కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసినందుకే ప్రజలు జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బండే కనకదుర్గ, బచ్చు కృష్ణకుమారి, తుంగల వెంకట గిరి, బచ్చు రఘునాథ ప్రసాద్, చెన్ను గాంధీ, మండలి రామ్మోహన్రావు, లింగం బాబురావు, కటికల బాలాజీ,కొట్టే విజయ్, చెన్ను బాబురావు, మండలి వెంకటేశ్వరరావు, చెన్ను రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### కానూరు పంచాయితీలో..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం మచిలీపట్టణం మండలం కానూరు పంచాయితీలో కృష్ణజిల్లా తెలుగు రైతు అద్యక్ష్యులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ కానూరు పంచాయితీలోనీ హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్, సచివాలయంలో ఉన్నటివంటి పట్టభద్రుల దగ్గరకు వెళ్లి కూటమి ప్రభుత్వం బలపరిచిన యం ఎల్ సీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తమ మొదటి ప్రాధాన్యత ఓటుని 1 అంకె మీద వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పీతా రాము, బొమ్మిడి పెదఏడుకొండలు, గోపు నరేష్ కుమార్, గోపు వెంకటరమణ,బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, ఈవన సత్యనారాయణ,వీరా చిన్నా, ఈవన ప్రభాకరరావు,బొమ్మిడి కొండా మొదలగు వారు పాల్గొన్నారు.

## మైలవరంలో విస్తృతస్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎన్డీఏ కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్త ఆదివారం విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారుఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని ది.27.02.2025న జరగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు పట్టభద్రుల ప్రగతి కోసం ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అఖండ విజయం చేకూర్చాలని అన్నారుఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పట్ల స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పి ఉద్యోగుల గౌరవం నిలిపిందని నియోజకవర్గయువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని మండల పరిషత్కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, విద్యా శాఖ కార్యాలయం, ఆర్.అండ్.బీ శాఖ డీఈఈ కార్యాలయం,పంచాయతీరాజ్ శాఖ డీఈఈ కార్యాలయం, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ డీఈఈ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయాలకు వెళ్లి ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.

### మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

శాసనమండలి ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థిగా జనసేన, బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది, విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ప్రతి ఒక్కరు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, కూటమి నాయకులు లుక్కా వెంకట పిచ్చియ్య, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), మొగల్ మురాద్ బేగ్, మేడికొండ విజయ్, భోగిరెడ్డి బుజ్జి, లింగం బాబూరావు, కొల్లూరి ఇమ్మానియేల్, గుగ్గిలం శ్యాంకుమార్, యలవర్తి చిన్నా, ముళ్లపూడి శ్రీను, కొట్టే విజయ్, కొండవీటి పాండురంగారావు, విశ్వనాధుని మురళీ, చందన నరసింహారావు, గరికపాటి హరిబాబు, గరికపాటి శ్రీను, శోభిల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



### ఆలపాటి గెలుపు కూటమి గెలుపుగా కృషి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకి ఘనవిజయం అందించలని కోరుతూ శనివారం స్థానిక 11వ వార్డులో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టీడీపీ నాయకులు సయ్యద్ జబీన్, ఖాది స్టోర్ అధినేత సయ్యద్ గఫర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు అలపాటి గెలుపు ప్రతి కర్యకర్త పనిచేస్తున్నరన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటును ఆలపాటి రాజాకు వేయాలని పలువురికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా, పట్టవు చిన్న, దాసరి పద్మ, సయ్యద్ మోబీన్, అస్మా, భాష, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## అలపాటి రాజా విజయం కోసం ఎమ్మెల్యే రాము విస్తృత ప్రచారం



**గుడివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు గురించి పట్టభద్రులందరూ ఆలోచించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక సత్యనారాయణపురంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలసి అలపాటి గెలపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించారన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్కు మద్దతుగా పట్టభద్రులు నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిమ్మగడ్డ కృష్ణారావు, సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపల్ చోడవరపు విజయ్కుమార్, కె.వి. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ కొమ్ము వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

### ఆలపాటి గెలుపుకు ప్రచారం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో శనివారం కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి పార్టీల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందికు కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్, టీడీపీ నాయకులు పంబా గిరిబాబు,షేక్ ఆదామ్ షరీఫ్, షేక్ సుభాని, షేక్ నాగుల్ మీరా పలువురు పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో ఆలపాటి గెలుపు తథ్యం

### జ్యోస్యం చెప్పిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట,ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ చైతన్య, నారాయణ, నాగార్జున, చేగు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి, మాజీ మంత్రి, విద్యావేత్త అలపాటి రాజేంద్రప్రసాద్ కి అత్యధిక మెజారిటీతో గెలుపు తథ్యమని ఆయన జ్యోస్యం చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఉపాధ్యాయులు ఆలోచించాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతకు ఉద్యోగాలు కల్పనపై దృష్టి పెట్టారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కి మనమందరం అండగా నిలవాలంటే ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఉపాధ్యాయులు, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును 1 పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కాలేషా, వడేఘర్ ప్రకాష్, వివిధ విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పురపాలక సంఘం అధికారుల విస్తృత పర్యటన





**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో శనివారం మున్సిపల్ శాఖ రాజమండ్రి ప్రాంతీయ ఉపసంచాలకులు సిహెచ్ నాగ నరసింహారావు విస్తృత పర్యటన చేశారు. నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణ బాబు, మున్సిపల్ శాఖ ఏఈ పని శ్రీనివాస రావు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి నందిగామ పట్టణంలోని ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం శానిటరీ సిబ్బంది ఆ ప్రాంతాం మొత్తాన్ని క్లీన్ చేసినప్పటికీ అక్కడ ఉన్న షాపుల వారు వారి షాపుల్లో చెత్తను రోడ్డు మీద వేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అదే షాపు యజమానులతో ఆ చెత్తను శుభ్రం చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నివారణపై నందిగామ పురపాలక సంఘం కమిషనర్ వివిధ గోడలపై ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిషేధిత ప్రచారాన్ని సంబంధించిన దృశ్యాలను పరిశీలించారు.

అనంతరం నందిగామ రైతు బజార్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. స్వయంగా ఆయనే క్యూ లైన్ లో నిలబడి అల్పాహారాన్ని తీసుకొని నా నేతను పరిశీలించారు. అనంతరం 9వ వార్డు పరిధిలోని మొక్కపాటి నగర్ కాలనీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పురపాలక సంఘానికి చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్నలూరులో చెత్త సేకరణపై ప్రత్యేక కార్యాచరణ



**కంచికచర్ల, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** మున్నలూరు గ్రామంలో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల లో చెత్త ఏరివేత పై ప్రత్యేక కార్యాచరణ నిర్వహించడం జరిగిందని గ్రామ కార్యదర్శి ఫణీంద్ర శనివారం తెలియజేశారు. గ్రామంలో చెత్త సంపద కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను సంపద కేంద్రానికి చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ తడి పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రానికి చేరవేయడం జరుగుతుందన్నారు. సంపద కేంద్రం ద్వారా సేంద్రీయ ఎరువు తయారవుతదన్న విషయం గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ ప్రత్యేక కార్యచరణ ప్రతి శని ఆదివారాలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళి, సెక్రెటరీ ఫణీంద్ర, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన



కంచికచర్ల ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ : స్థానిక అంతర్గత వీధులలో ప్రజలకు తడి,పొడి చెత్త సేకరణ పై డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ శనివారం అవగాహన కల్పించారు. స్థానికంగా ఆయన పర్యటించి పారిశుధ్య సిబ్బంది చెత్త సేకరణ ఎలా చేయాలి, ప్రజల తడి పొడి చెత్త ఎలా భద్రపరచాలి క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి బి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్లు వెల్లంకి రామారావు, బత్తుల శివ ప్రసాద్, బిల్ కలెక్టర్ రఘు,, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## గొట్టుముక్కల గ్రామంలో చెత్త సేకరణ పై ప్రత్యేక చర్యలు

**కంచికచర్ల ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శని,ఆదివారాలలో చెత్త రివేత పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి వి.వనిత శనివారం తెలిపారు. గ్రామంలో చెత్త సేకరణ చేయిస్తూ చెత్త సంపద కేంద్రం పనిచేస్తుందని ఈ చెత్తను అక్కడికి చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించి తడి,పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రానికి తరలిస్తామన్నారు. తద్వారా అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని గ్రామస్తులకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతి శని, ఆదివారాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి. రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్‌నాథ్, ఎంపిటిసి, క్లాప్ మిత్రులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీలో గోతులను పూడ్చిన బీజేపీ పట్టణాధ్యక్షుడు



**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణలోని టిడ్కో కాలనీలోకి వెళ్ళే రాహదారికి మధ్యలో పడిన గోతులను బిజెపి అధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పూడ్చడం జరిగింది. శనివారం స్థానిక టిడ్కో కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు మధ్యలో పడిన గోతులను బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్ కె అధ్వర్యలో పూడ్చిచి తమ వంతు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడ్కో కాలనీలో మళ్ళి చెత్తాచెదారం పోరిగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము టిడ్కో కాలని విషయంలో శ్రద్ద వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లంక రాంబాబు, గాదే చరణ్, టిడ్కో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన మందిర ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మేజర్ :** మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పరిశుద్ధ పౌలు సీఎస్ఐ దేవాలయ మందిర ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని సిఎస్ఐ కృష్ణ – గోదావరి అధ్యక్షఖండ పీఠాధిపతులైన ది. రైట్.రెవ. డా. తంటెపూడి జార్జి కోర్నిలియస్ బిషప్ తండ్రి నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నందిగామ పట్టణంలో ఎం ఆర్ ఆర్ కళాశాల, ప్రతిభ, గౌతమ స్కూలు సందర్శించి అధ్యాపకులను, గ్రాడ్యుయేట్స్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఓటును ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభ్యర్థించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కూటమి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించండి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణంలో జె ఆర్ సి కళాశాలలో స్థానిక నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) ఉపాధ్యాయులకు ఎన్నికల కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ సమాజానికి ప్రతిభావంతులైన పట్టభద్రులను అందించే మేధా సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు, లెక్చరర్స్ ఈనెల 27న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కోసం మొదటి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో లక్ష్మణరావుకు దళిత వర్గలు ఓట్లు వేసి గెలిపించాలి

### ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** కె.ఎస్.లక్ష్మణ రావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల, ముఖ్యంగా దళిత వర్గలు ఐక్యతతో గెలిపించాలని ఆదిమంద్రా జిల్లా అధ్యక్షుడు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పొంగులేటి జయరాజు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక రాజేంద్ర నగర్లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి పి.డి.ఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్య లపై గత 15 సంవత్సరాల నుండి లక్ష్మణరావు పోరాడు తున్నారన్నారు. బలహీన వర్గాల సమస్యలను చెప్పుకోవటానికి ఉన్న ఏ కైక మార్గం శాసన మండలిలో లక్ష్మణరావు గెలిపించడమేన్నారు. అంబేద్కర్ భవనంలో జరిగిన అనేక కార్యక్రమలో పాల్గొన్న కె.ఎస్ లక్ష్మణరావు విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటిరిల్, డియస్సీ తదితరు కోచ్చింగ్లకు ఈ ప్రాంతాల ప్రజలకు ఉప యెగపడ్డరన్నారు. ఉద్యమ అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావును అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు.

# డా. ఎండీ ఖలీల్ బాబుకి ఆధ్యాత్మిక శాస్త్రవేత్త అవార్డు ప్రదానం





ఏ.కొండూరు, మేజర్ న్యూస్: ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సెంటర్, ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధంగా పని చేస్తున్న డీన్ వాన్ ల్యూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఆఫ్ ఆంధ్ర యూని వర్సిటీ వారు సంయుక్తంగా సూఫీ పరంపర వారసులు, చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి తనయులు మానవతావాది, తన సేవల ద్వారా శాంతి సందేశాన్ని, విశ్వ సమైక్యతకు పాటు పడుతున్న హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా దర్బార్ ధర్మకర్త డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి సబరి(ఖలీల్ బాబు) కు ' స్పిరిట్యువల్ సైంటిస్ట్ (ఆధ్యాత్మిక శాస్త్రవేత్త)' అవార్డును అందచేశారు. శుక్రవారం విజయనగరం దర్బార్ కి విచ్చేసిన డీన్ వాన్ ల్యూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్ల కృష్ణ వీర్ అభిషేక్ దుశ్శాలువతో ఖలీల్ బాబును సత్కరించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ బాబాపై భక్తితో తాను స్వయంగా రాసిన ఇంగ్లీష్ కవితలతో కూడిన పుస్తకాన్ని ఖలీల్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ వీర్ అభిషేక్ మాట్లాడుతూ సూఫీయి జం యొక్క గొప్పతనాన్ని వివరించారు. సర్వ మత, సర్వ మానవ సమ్మేళనమే సూఫీ మార్గమని, ప్రపంచం అంతా ఈ మార్గాన్ని అనుసరిస్తే విశ్వ శాంతికి అది అంకురార్పణ అవుతుందని ఆకాంక్షించారు. ఖలీల్ బాబు లాంటి మహో న్నత వ్యక్తులు సూఫీ పరంపర వారసులుగా మానవత్వాన్ని, సమ సమాన త్వాన్ని చాటుతూ అందిస్తున్న సేవలు దశ దిశలా వ్యాపించడం, దాన్ని గుర్తిం చిన తమ పీస్ స్టడీస్ కేంద్రం ఈ అవార్డును ఖలీల్ బాబు లాంటి ఆధ్యాత్మిక మానవతావాదికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. డాక్టర్ ఖలీలుల్లా దార్శిక నాయకుడని, ఏటికి సంస్థ స్థాపకుడిగా, ఆయన తన జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం అంకితం చేశారని డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ అన్నా రు. ఐక్యత, సేవను ప్రోత్సహించడానికి కులం, మతం మతాల అడ్డంకులను అధిగమించి, కరుణ, స్వావలంబన అనే ఉదాత్తమైన విలువలతో డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ చేస్తున్న సేవ ఎందరినో ఉత్తేజపరుస్తోందన్నారు. మానవతా వాద వారసత్వాన్ని నిర్మించి, నిజమైన సేవ సంకల్పం, నిస్వార్థ హృదయం నుండి ఉద్భవించిందని నిరూపించారన్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం, రక్తదాన శిబిరాలు, నిరాశ్రయులైన వృద్ధులకు ఓల్టేజ్ హోమ్ వంటి కార్యక్రమాలను డాక్టర్. ఖలీలుల్లా షరీఫ్ నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఆయన తన గౌరవనీయమైన తండ్రి అతావుల్లా బాబా నుండి సంక్రమించిన ఆధ్యాత్మిక విలువలను గొప్ప స్థాయికి తీసుకువెళ్లారన్నారు. వృద్ధాశ్రమాలు, అనాథా శ్రమాలు, టెర్రా కోట్ వంటి వృత్తి, ఉపాధి శిక్షణ కార్య క్రమాలను రూపొందించడంలో, సమాజంలోని నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు గౌరవం, సాధికారత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారనికొనియాడారు. సామాజిక సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం, మతపరమైన సమగ్రత, జాతీయ సమైక్యతకు ఆయన చేసిన కృషికి మదర్ థెరిసా అవార్డు (2018), భారత సేవక్ రత్న, సమాఖ్య భారత్ పురస్కారాలతో సహా అనేక ప్రశంసలను అందుకోవడం అభినందనీయమన్నారు. అతని అవిశ్రాంత ప్రయత్నాలకు, సమాజంపై ఆయన సేవలు తీవ్ర ప్రభావాన్ని చూపినందుకు గుర్తింపుగా డా. ఎం డీ ఖలీలుల్లా షరీఫ్‌ను స్పిరిచ్యువల్ సైంటిస్ట్ అవార్డుతో సత్కరిస్తున్నామని ప్రకటించారు.

అవార్డు గ్రహీత ఖలీల్ బాబు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకి ఎన్నో సంస్థలు అవార్డులు ఇస్తున్నాయని, ఐతే వాటికన్నా తనకు ఖాదర్ బాబా సేవే పెద్ద అవార్డు అని అన్నారు. సూఫీ అంటే హృదయ శుద్ధి అని, సూఫీ అంటే ఒక మాతృమూర్తి హృదయమని, ఒక తండ్రి స్పర్శ అని ఉద్ఘాటించారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలకు వారసత్వ సంపదలని, వారిని ఆరాధించే వాళ్ళు సమాజం పట్ల బాధ్యతగా ఉంటారని అన్నారు. తద్వారా మంచి సమాజం నిర్మాణం జరిగి, విశ్వశాంతి పరిఢవిల్లుతుందని ఉపోద్ఘటించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు అధ్యాపకులు డాక్టర్ పీవీ గోపాలరాజు మాస్టర్, అహమ్మద్ బాబు, బాబా భక్తులు రంగా రావు, ఏ.సంతోష్, జ్ఞానేశ్వర్, జుజ్జూరు ఖాదర్, నాగూర్, సీనియర్ జర్నలి స్టులు జె.శేషగిరి, విజయభాస్కర్, రామకృష్ణ, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యెక్కంటి కొండారెడ్డికి ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు కేసన వెంకటేశ్వరరెడ్డి మావయ్య యెక్కంటి కొండారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెంకటాపురంలోని వారి నివాసానికి శనివారం వెళ్లారు. కొండారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వెంకటేశ్వరరెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి చంటికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం పట్టణానికి చెందిన ప్రముఖులు బండి స త్యనారాయణ (చంటి) ఇటీవల మృతి చెం దారు. ఈ విషయం తెలుసుకున్న మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం మైలవరం పట్టణంలో బండి చంటిగారి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గుమ్మా శ్రీనివాస్ యాదవ్‌ని గెలిపించండి



గుడివాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి గుమ్మా శ్రీనివాస్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నగేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక బంటుమిల్లిరోడ్డు లోని బి.సి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గుమ్మా శ్రీనివాస్ తో కలిసి నగేష్ విలేకర్లుతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాలోని పట్టభద్రులు గుమ్మా శ్రీనివాస్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీ.సీ సంఘం ప్రధాన కార్యదర్శి కూచిపూడి వాసుదేవరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుంభం నాగమణి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలిశెట్టి హరిబాబుకి ఘనంగా నివాళులర్పించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి కృష్ణతేజ తండ్రి హరిబాబు ఇటీవల మృతి చెందారు. హరిబాబు సంస్మరణ కార్యక్రమం వారి స్వగ్రామమైన తుమ్మలపాలెంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు హరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఓవర్ లోడుతో వెళ్తున్న

## ఆటో వాలాలకు ఎస్ఐ కౌన్సిలింగ్



గుడివాడ, మేజర్ న్యూస్: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో వాలాలకు రూరల్ ఎస్ఐ చంటిబాబు శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. గుడివాడ మండలం మల్లాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఓవర్ లోడు, అతివేగంతో వెళు తున్న ఆటోలను ఆపి అతివేగం, ఓవర్ లోడు ప్రమాదకరం అని వాహన చోదకులకు తెలియజేశారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించకూడదని, ఇలా అయితే ఇబ్బందులతో పాటు, ప్రమాదాలు జరుగుతా యని చెప్పారు. ప్రతి వాహనానికి రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్బీఆర్సిఈ 27వ వార్షికోత్సవ వేడుకలు



జి.కొండూరు మేజర్ న్యూస్ : కులం మతం ప్రతిభకు అడ్డు కాదని, పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు విద్యార్థిని విద్యార్థులకు ఉద్బోధిం చారు. మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (ఎల్బీఆర్సిఈ) 27వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం, ప్రవాస భారతీయులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి, కళాశాల చైర్మన్, కో ఫౌండర్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, లయన్ ఎస్. వి.ఎన్ నివృతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కళాశాల వ్యవస్థాపకులు దివంగత లకిరెడ్డి బాలిరెడ్డి అప్పట్లోనే ఓడపై సముద్రమార్గం ద్వారా అమెరికా వెళ్లి అక్కడ ఎన్నో కష్టాలకు ఓర్చి, శ్రమించి అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొ న్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మిం చిన బాలిరెడ్డి అమెరికా వెళ్లినప్పటికీ మాతృ భూమిని మరువకుండా ఆయన స్వగ్రామమైన వెల్వడం గ్రామం నుంచి దాదాపు 2,500 మందికి పైగా అమెరికాకు తీసుకెళ్లి వాళ్లు అంతా ఆర్థికంగా స్థిర పడేటట్లు సేవలందించారన్నారు. బాలిరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మైల వరం ప్రాంతంపై మమకారంతో ఇక్కడ లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరిం గ్ కళాశాలను నెలకొల్పి స్థానికంగా ఉన్నత విద్యా భివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా మార్చే క్రమంలో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ డీమ్డ్ యూనివర్సిటీ మైలవరంకు మ ణిహారం కావాలన్నారు. కళాశాల నిర్వహణలో ఆ ర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ నాణ్యత ప్రమాణాల విషయంలో ఎల్బీఆర్సిఈ యాజమాన్యం రాజీ పడదన్నారు. లకిరెడ్డి హని మిరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి తన స్వంత నిధుల ను వెచ్చిస్తున్నారని, ఆయన సేవలు ఆదర్శనీయ న్నారు. విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడుతూ శాటిలైట్ కూడా ఒకేసారి కక్ష్యలోనికి ప్రవేశించదన్నారు. రెండు, మూడు దశలో దాటు కొని కక్ష్యలోకి వెళుతుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఆఖరి మూడో దశలో కష్టపడి సృజనాత్మకతతో ప్రతిభను చాటుకోవాలన్నారు. ఎల్బీఆర్సిఈలో చదువుకునే ప్రతిబిడ్డ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రయోజకులుగా ఎదగాలన్నారు. బాలిరెడ్డి నెలకొల్పిన ఈ కళాశాలకు మంచి పేరు తీసుకురావటమే బాలిరెడ్డికి మనమందం ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. భారతీయ విద్యార్థులు ప్రపంచ దేశాలతో పోటీ పడాల న్నారు. ఉన్నతన విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క రూ ప్రపంచంలో అత్యుత్తమ మానవ వనరులుగా మారిన భారతీయుల్లో ఎల్బీఆర్సిఈ విద్యార్థిని, విద్యార్థులు కూడా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సుందరంగా శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రం





**జగ్గయ్యపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** యన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలంలో గల ముక్త్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని అధికారులు సిబ్బంది అత్యంత రమణీయంగా విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చే పనిలో అందరూ నిమగ్నులయ్యారు.శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రం విశిష్టత ఈ మహా శివరాత్రి సందర్భంగా భక్తుల కోసం వివరిస్తూ.. ఈ క్షేత్రానికి క్షేత్ర పాలకులుగా ఈశాన్య మూల కోనేటి రాయుడు స్వామి వారు శ్రీదేవి భూదేవి సతీ సమేతంగా కొలువై ఉన్నారని ప్రధాన అర్చకులు విఖానాసచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణం 46 ఎకరాలలో సుమారు వంద దేవస్థానాలు కొలువైన ఉన్న శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రానికి క్షేత్ర పాలకులుగా కోనేటి రాయుడు స్వామి వారు శ్రీదేవి, భూదేవి సతీ సమేతంగా ప్రతి రోజు భక్తులతో పూజలందుకుంటున్నారన్నారని ఈ ఆలయానికి అమృత లింగేశ్వర స్వామి,కామాక్షి అమ్మవారు,విజయ గణపతి ప్రధాన స్వామి అమ్మవార్లుగా కొలువుదీరి భక్తులతో పోటెత్తిన భక్తజనంతో పూజలందుకుంటున్నారు. అమృత లింగేశ్వర స్వామి వారు ఈ క్షేత్రంలో ఐదు అవతారాలతో భక్తులకు దర్శనమిస్తూ పంచముఖ అమృత లింగేశ్వర స్వామిగా ప్రతి రోజు అభిషేకాలతో పూజలందుకుంటున్నారని అని అన్నారు.ఈ క్షేత్రంలో అమ్మవారు కామాక్షి మాతగా దర్శనమిస్తూ,ప్రత్యేకంగా భక్తులతో ప్రతి రోజు కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుంది. భక్తులకు విఘ్నాలు తొలగిపోయి,భక్తులకు విజయాలు చేకూరాలని విజయ గణపతి గా పూజలు అందుకుంటున్నారు.ఈ క్షేత్రంలో గణపతి,సుబ్రహ్మణ్య స్వాముల ఆరు అవతారాలతో భక్తులతో ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. ఈ క్షేత్రంలో ఇరవై ఆరు అవతార మూర్తులుగా శివుని, అమ్మవార్లు, కోటి లింగాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, ముప్పై రెండు స్వామి వారి లింగ ప్రతిష్టలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి.ఈ క్షేత్రంలో నవగ్రహ మండపం, నంది మండపములున్నాయని అన్నారు.అలాగే ప్రధాన అర్చకులు సంగాపు మణికంఠ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రతి రోజు స్వామి వారికి నిత్య అభిషేకాలు,పూజలు,లింగ ప్రతిష్టలు,శాంతి పూజలు, దోష నివారణ పూజలు,యగ్నాలు,హోమాలు, నవగ్రహ పూజలు ఆలయం వారు చేపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి స్వామి వారు అనుగ్రహం ఎల్లవేళలా వారు అడిగిన కోరికలను వెంటనే నెరవేరింది అనే భక్తుల నుండి అందుతున్నాయని, ఇప్పటికే విదేశాలు ఆంధ్ర తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి సుమారు రెండు లక్షల కి పైన లింగ ప్రతిష్టలు చేయించడం జరిగింది అని వారు వివిధ ప్రత్యేక పూజలు చేయించుకొని స్వామి వారి అనుగ్రహంతో కీర్తి,ప్రతిష్టలు,అష్ట అష్టయిశ్వర్యాలు, ఆయురారోగ్యాలను పొందారని ఆయన అన్నారు.శివరాత్రి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం జరుగుతుందని కనుక యావన్మంది భక్తులందరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ క్షేత్రానికి అన్ని ప్రాంతాల నుండి వివిధ రకాల ప్రయాణ సౌకర్యాలు ఉండడంతో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఎన్ యుజె(ఐ) నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా బడే ప్రభాకర్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇండియా) న్యూఢిల్లీ సంఘ 2024-26 ద్వైవార్షిక ఎన్నికల్లో జాతీయ కార్యవర్గం ఎన్నిక 45మంది పాలకవర్గ సభ్యులుతో ఇటీవల ఏకగ్రీవంగా జరిగింది. మధ్యప్రదేశ్ కు చెందిన సురేష్ శర్మ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి బడే ప్రభాకర్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేత ప్రభాకర్ జాతీయ సంఘ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ నేతలు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. గత పాలక వర్గంలో రెండు సంవత్సరాలు జాతీయ కార్యదర్శిగా సమర్ధనీయ సేవలు అందించిన బడే కు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 45మందితో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ యు జే (ఐ) నూతన కమిటీలో వైస్ ప్రెసిడెంట్ గా ప్రాధాన్యత దక్కింది. ఈ సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ జిల్లా అమ్రసర్ శ్రీకాళికా మాత మందిర్ సన్నిధిలో శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీ ప్రేమ గిరి మహారాజ్ చేతులమీదుగా ఈ మేరకు బడే ప్రభాకర్ ఘనంగా సత్కారం అందుకున్నారు. ఈ సన్మాన సభలో,



ప్రేమ గిరి మహారాజ్‌తో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీకాళికా మాత గోశాల ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు చాంద్ మాల్ అగర్వాల్, ఎన్ యు జే(ఐ) సంఘ నేతలు నాగనబోయిన నాగేశ్వరరావు, సింహాద్రి కృష్ణ ప్రసాద్, తాడి రంగారావు, శివశ్రీ, బద్దం సుమలత, లేబాక నాగేశ్వరరావు అక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎన్ యు జె (ఐ) సంఘ నేతలు పాల్గొన్నారు. ఈకార్యక్రమం రాజస్థాన్ ఆరావళి పర్వత శ్రేణుల్లోని శ్రీ కాళికా మాత శక్తి పీఠంలో దిగ్విజయంగా జరిగింది.

# విజ్ఞాన్ హై స్కూల్లో ఘనంగా మినీ వార్షికోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట: ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** పట్టణంలో గల విజ్ఞాన్ హై స్కూల్‌లో అట్టహాసంగా జరిగిన విజ్ఞాన్ నగర్ బ్రాంచ్ విజ్ఞాన్ వైభవ్ ( మినీ వార్షికోత్సవ ) వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విజ్ఞాన్ వైభవ్ ప్రోగ్రాం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. సంవత్సరం మొత్తం అకడమిక్ సిలబస్ తో వత్తిడితో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించే ఉద్దేశ్యంతో విజ్ఞాన్ వైభవ్ ప్రోగ్రాం ను రూపొందించటం జరిగిందని స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పేర్కొన్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం రూపొందించటం జరిగందని తెలిపారు. తల్లిదండ్రుల కోరికలకు, ఆశలకు అనుగుణంగా విద్యార్థుల భవితకు అవసరమగు చదువుతో పాటు ఎన్ సి సి ఐఐటి లలో శిక్షణ వంటి ఎన్నో హంగులను తమ విజ్ఞాన్ విద్యాసంస్థ కలిగి ఉందని, పట్టణంలో వివిధ శాఖలు వారు నిర్వహించిన పలు పలు రకాల పోటీలలో తమ విద్యార్థులు బహుమతులు గెలిచి గుర్తింపు కలిగిన ప్రతిభను కనపరుస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేశారు.




## నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** పావన కృష్ణానది తీరమున పంచ నారసింహ స్వామివారు కొలువైయున్న క్షేత్రము వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నిత్యం జరుగు అన్నదానం నిమిత్తం నందిగామ వాస్తవ్యులు తుర్లపాటి వెంకట మార్కండేశ్వరరావు బాల త్రిపుర సుందరి అనువారు రూ.20,116లు, మచిలీపట్నం, కొత్తగూడెంకు చెందిన ఇద్దరు దాతలు రూ.5001లు, రూ.5116లు నగదు రూపములో విరాళం గా సమర్పించినారని దేవస్థాన వంశపారం పర్యధర్మ కర్త, డాక్టర్ వి.యల్. ఇందిరాదత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేశారు. వారికి దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

## రైతు బజార్ రైతుల సమస్యలు అడిగి తెలుకున్న ఏడిఎమ్ మంగా



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** రైతు బజారు పరిధిలో ఉన్నటువంటి రైతులు నేరుగా రైతుబజారుకు టమాటాలు తీసుకు వచ్చే రైతుల పొలానికి వెళ్లి వారి సమస్యలను మార్కెటింగ్ శాఖ ఏ డి ఎమ్ మంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుండి రైతు బజారుకు టమాటాలు వస్తే ఇక్కడ పండించే రైతులకు ఇబ్బందిగా ఉన్నదని వారు విన్నవించడం జరిగింది.అనంతరం మార్కెటింగ్ శాఖ ఏ డి ఎమ్ మంగా మాట్లాడుతూ ఇతర జిల్లాల నుండి టమాటాలు రానివ్వకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇక్కడ పండే టమాట పంట రైతు బజారు లో అమ్ముకొవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మార్కెట్ యార్డు సెక్రెటరీ వెంకట నరసింహారావు , హార్టికల్చర్ ఆఫీసర్ వర్ధిని, రైతుబజార్ ఎస్టేట్ అధికారి కేవీ రమణ, తిరుమలగిరి గ్రామ రైతులు సాంబ, శ్రీను, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సి.యస్.ఐ చర్చి ప్రారంభోత్సవంలో తన్నీరు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించి న పరిశుద్ధ పౌలు సి.యస్.ఐ దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సేవకులు, సంఘస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడం, పవిత్రమైన ఈ కార్యక్రమంలో నేను పాల్గొనటం నా అదృష్టం అని, ఆ ఏసు క్రీస్తు ప్రభువు యొక్క చల్లని దీవెనలు, మన ప్రాంత తో పాటు మన కుటుం బం పై కూడా మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్,విజయవాడ కనక దుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, కాకనబోయిన నాగరాజు, గడ్డం శివరామకృష్ణ, మోరే దుర్గాప్రసాద్, దేవరశెట్టి అంజి, కూచిపూడి సుధాకర్, దేరంగుల శీను, నల్లబోతుల వెంకటేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాను

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావుని విజయవాడ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీను ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై చర్చ జరిగింది. జర్నలిస్టుల హక్కులను రక్షించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు అట్లూరి రాజశేఖర్, మున్నంగి నిరీక్షణ రావు, ధనియాల అప్పారావు, కోడూరి రామకృష్ణ, కోటేశ్వరరావు, చెంచుకృష్ణ, రాంబాబు, సురేష్, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



## యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానంటూ హామీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే 2025 రాష్ట్ర డైరీనీ శనివారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేసే జర్నలిస్టులందరికీ తన అభినందనలు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి వెలకట్ట లేనిదన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్ జర్నలిస్టుల అక్రిడేషన్ లకు సంబంధించిన విషయమై కలెక్టర్ తో మాట్లాడగా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్, మచిలీపట్నం నియోజకవర్గం యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎం వి వి శ్రీరామ్, సీనియర్ నాయకుడు నాగేశ్వరరావు, రమణ, సునీల్, కౌసర్, ప్రకాష్ రావు, షరీఫ్, సాయి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారు

## ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** వృత్తిరీత్యా జర్నలిస్టులు అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, అటువంటి వారికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎన్నో యేళ్లు సొసైటీ తరపున ఇంటి స్థలం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. విజయవాడ గురునానక్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో యార్లగడ్డ వెంకట్రావును శనివారం పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిశారు. ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం తరపున ఇంటి స్థలం కేటాయింపుకు సంబంధించి ఎమ్మెల్యేకు జర్నలిస్టులు వివరించారు. గన్నవరం నియోజకవర్గం, నున్న గ్రామ పరిధిలో ఉన్న సొసైటీ భూమిలో ఆక్రమణలు తొలగించాలని, అదే విధంగా ఆ స్థలం సొసైటీకి ఇచ్చేలా ప్రభుత్వం తో మాట్లాడాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. ఈ జర్నలిస్టు సొసైటీకి సంబంధించిన స్థలం గురించి, జరిగిన పరిణామాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ల దృష్టికి



తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. 17 యేళ్లుగా ఈ సమస్య పై జర్నలిస్టులు తిరుగుతూనే ఉన్నారని, ప్రభుత్వాలు మారినా.. స్థలం కేటాయింపు పూర్తిగా జరగకపోవడం ఆశ్చరంగా ఉందన్నారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు, ప్రభుత్వ పెద్దలకు కూడా వివరించి తన వంతు సహకారం అందిస్తానని జర్నలిస్టులకు భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ నిధుల మంజూరుకు సహకరించాలి



**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** మున్సిపల్ శాఖ రాజమండ్రి ప్రాంతీయ ఉపసంచాలకులు సిహెచ్ నాగ నరసింహారావు గ నందిగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. నందిగామ విచ్చేసిన మున్సిపల్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు నరసింహారావు ని మండవ కృష్ణ కుమారి బాబు జగజీవన్ రావు కమ్యూనిటీ హాల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ మేరకు నందిగామ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఏపీ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాలతో త్వరలో పూర్తి సమగ్ర నివేదికతో నందిగామ మున్సిపాలిటీలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక తయారు చేసుకొని చేయవలసిన పనులకు నిధుల మంజూరుకు సహకరించాలని నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణ బాబుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారులకు ఘన సన్మానం

**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** నియోజకవర్గం నుండి భారతదేశ జంప్ రోప్ జట్టులో స్థానం సంపాదించిన అంతర్జాతీయ క్రీడాకారులను నందిగామ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో గల ఏకత్వా విద్యార్థులు కొండూరు సన్నీ, షేక్ ఆయేషా సిద్దిక ఇటీవల మహారాష్ట్ర నాసిక్ పట్టణంలో జరిగిన 21వ జాతీయ జంప్ రోప్ క్రీడలలో అసమాన క్రీడా ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయినా సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, వారికి అంతర్జాతీయ పోటీలకు వెళ్లడానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం నుండి భారతదేశ జట్టు తరుపున విద్యార్థులు ఆడటం తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా విజాతులకు తిరిగి రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైతన్య



విద్యాసంస్థల అధినేత ఆమరణీయని రమేష్ బాబు, ప్రిన్సిపల్ అమరనేని కార్తీక్, శాంతి, ఏకత్వ పాఠశాల అధినేత అమరనేని మనోజ్, ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, ఉపాధ్యాయులు కోటి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా టీడీపీ నేత శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**నందిగామ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** పట్టణంలోనే కాకాని నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలికులు బచ్చుల బోసు బాబు, కూటమి నేతల సమక్షంలో టీడీపీ నాయకులు కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయ కుల శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. నాయకులు మిత్రమండలి సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పలువురు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏ వన్ బిర్యానీ పాయింట్ వద్ద పేదలకు అన్న వితరణ నిర్వహించారు. శ్రీనివాస్ మరెన్నో ఉన్నత పదవులు నిర్వహించాలని తెలిపిన పలువురు కూటమి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదల పక్షాన నిలబడి గడిచిన 9 సంవత్సర కాలంలో 1700 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిన సందర్భంగా, సహాయ సేవా క్యాంటీన్‌లో పేద ప్రజల మద్యన ఘనంగా కేక్ కటింగ్ చేశారు. సహాయ ఫౌండేషన్ చెర్మెన్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఒక్క దాతకు, సహాయ ఫౌండేషన్ సభ్యులకు, పెద్దలకు, మీడియా మి త్రులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా, మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ,అంకాల రామకృష్ణ, సుధాబత్తుల లక్ష్మి, బడుగుఉమాదేవి, దుర్గా, లక్ష్మి, ఖాజా, తూము రవీంద్ర పాల్గొన్నారు.

## పరిశోధనల్లో కెయూకు సహకారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరిశోధనా అంశాల్లో అధ్యాపకులకు, విద్యార్థులకు సహకారం అందిస్తామని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ క్వీన్స్ ల్యాండ్ ప్రొఫెసర్ ప్రసాద్ యార్లగడ్డ హామీ ఇచ్చారు. కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన విభాగం, ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్ కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యములో ఇంజినీరింగ్ బయోమెమిటిక్ నానోస్ట్రక్చర్డ్ మెటీరియల్స్ అనే అంశం పై నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కంబేటింగ్ యాంటిమిక్రోబియల్ రెసిస్టెన్స్ ను ఎదుర్కోవడంతో పాటు బయోమెడికల్ అప్లికేషన్ లను మెరుగుపరచడం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, విభాగ అధిపతి డా. సుజాత, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999